కరాటేతో బాలికలకు ఆత్మరక్షణ

- విద్యార్థినులకు కరాటేలో శిక్షణ
- తిరుమలగిరి జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీలో అమలు
- వారంలో రెండు రోజులు, మూడు నెలల పాటు తర్ఫీదు




తిరుమలగిరిలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థినులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం కరాటే శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసింది. గ్రామీణ పాఠశాలల్లోని విద్యార్థుల్లో భయాన్ని పొగొట్టేందుకు కరాటే శిక్షణ శిబిరాలను విద్యాశాఖ నిర్వహిస్తుంది. అందులో భాగంగానే మండలంలోని తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరి బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలను ఎంపికచేశారు. రెండు పాఠశాలల్లో కలిపి సుమారు రెండు వందలకు పైగా విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో..

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో 6, 7, 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వారంలో రెండు రోజులు, మూడు నెలల పాటు విద్యార్థినులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆపద సమయాల్లో ఆత్మరక్షణకు మెలకువలు, ఏకాగ్రత పట్టుదల పెరిగేలా శిక్షణ ఇస్తున్నారు. మనల్ని మనం రక్షించుకోవడంతో పాటు ఇతరులను రక్షించటానికి ఉపయోగపడే గుపడే వెపన్ (నాన్‌చాక్) ఫిజికల్ ఫిట్‌నెస్‌కు పనికొచ్చే కటాఫ్ కాళ్లు చేతులనే ఆయుధాలుగా మలుచుకొని ఎదురివారి దాడి నుంచి రక్షించుకొనేందుకు వివిధ అంశాల్లో సాధన చేయిస్తున్నారు. మూవింగ్ పంచెస్, పవర్ స్టాండింగ్స్, డౌర్ బ్లాక్స్, నైఫెన్‌బ్లాక్స్, కిక్స్ ఫ్రంట్ కిక్స్, సైట్‌కిక్స్, కుక్కికలతో పాటు జంపింగ్, ఫ్లెయింగ్ కిక్స్, బ్రేకింగ్స్, తదితర అంశాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. విద్యార్థినీలను రెట్టింపు ఉత్సాహంతో కరాటేలో శిక్షణ పొందుతున్నారు. నేర్చుకున్నది భవిష్యత్‌లో కూడా ఉపయోగపడుతుందని, వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు రోగ నిరోధకశక్తి పెరుగుతుందనే ఉద్దేశంతో విద్యార్థినులు ఆసక్తి చూపుతున్నారు.

పట్టుసాధిస్తున్నాం



కరాటే ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగంగా ఉంటుందని మా ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడంతో ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుంటాం. మూడు నెలల పాటు శిక్షణ తరగతులను నిర్వహించనుండటంతో పూర్తి స్థాయిలో నేర్చుకోవచ్చు. కరాటేపై పూర్తిగా పట్టుసాధించే విధంగా తయారు చేస్తున్నారు.

– షేక్ అఫ్రీన్, 9 తరగతి విద్యార్థిని

ఇతరులకు రక్షణగా ఉంటా



ప్రస్తుతం మనం నివసిస్తున్న సమాజంలో కరాటే అన్నది చాలా అవసరం. ఆడపిల్లలకు రోజు రోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. ఆపద సమయంలో నన్ను నేను ఏలా కాపాడుకోవాలో కరాటేలో నేర్చుకుంటున్న. నేను నేర్చుకుంటున్న కరాటే ద్వారా ఇతరులను కూడా రక్షిలిగిస్తానన్న నమ్మకం ఏర్పడుతోంది.

– ఎస్. నందిని, 9 తరగతి విద్యార్థిని, కేజీబీవీ

చురుకుదనం పెరుగుతుంది



ప్రస్తుత సమాజంలో కరాటే నేర్చుకోవడం అందరికి అవసరం. కరాటే మనిషిలో చురుకుధనాన్ని పెంచుతోంది. కరాటేలోని అన్ని అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మాస్టర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నది. విద్యార్థులు దృష్టి సారిస్తున్నారు.

– కవిత, ఎస్ఓ, కేజీబీవీ, తిరుమలగిరి

'జేఎన్1'తో ఆందోళన చెందొద్దు

- కొత్త వేరియంట్లు పుట్టుకరావడం సహజమే
- ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

'సాక్షి'తో చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ అంజయ్య



మిర్యాలగూడ అర్బన్ : కరోనాతో తీవ్ర ఇబ్బందులు పడిన ప్రజలు.. వైరస్ పేరెత్తితేనే హడలెత్తి పోతున్నారు. మళ్లీ కరోనా రోజులు గుర్తుకు చేసుకుంటూ వైరస్ మహమ్మారి ఎలా విరుచుకపడుతుందోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వైరస్ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై నాలుగు దశాబ్దాలుగా మిర్యాలగూడ పరిసర ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ చిల్డ్రన్స్ వైద్య నిపుణులు డాక్టర్ అంజయ్య 'సాక్షి'తో పంచుకున్నారు.

చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్త..

ప్రస్తుతం విస్తరిస్తున్నట్లుగా ప్రచారంలో ఉన్న జేఎన్1తో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కరోనా వైరస్ వచ్చిన తరువాత అనేక కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చాయి. దానిలో భాగంగానే వైరస్ జేఎన్1 గా రూపాంతరం చెందింది. అయితే ఇది ఎక్కువగా విస్తరించే లక్షణం ఉండటంతోనే కొంత ఆందోళన చెందుతున్నారు. ఈ వైరస్ ఎక్కువగా 60ఏళ్ల వయస్సు పైబడిన వారితో పాటు చిన్నారుల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి సోకుతుండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. ఎక్కువ జనసముదాయాలు ఉన్న చోటుకి వీరు వెళ్లకపోవడమే మంచింది. మాస్కులు ధరించడంతో పాటు సామాజిక దూరం పాటిస్తూ ప్రభుత్వ సూచనలు పాటిస్తే వైరస్‌ను దరిచేరకుండా చేయవచ్చు. అయితే వైరస్ సోకిన వారిలో సాధారణ జలుబు, దగ్గు, గొంతులో గరగర, తలనొప్పి, సైనసైటీస్ వంటి లక్షణాలు ఉంటాయి. దీర్ఘకాలిక వ్యాధులున్న వారు ఈ వైరస్‌పై అప్రమత్తంగా ఉండాలి. అవసరమైతే వైద్యుల సూచనల మేరకు బూస్టర్ డోస్ వేసుకోవాలి. రోగనిరోధక శక్తి పెంపుకోసం వైద్యుల సూచనల మేరకు మందులను వాడాలి. వైరస్ లక్షణాలు ఉన్నట్లు భావిస్తే సొంతంగా మందులు వాడకుండా వైద్యుల సూచనల మేరకు మాత్రమే వాడి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.7,792 కోట్లు స్కాలర్‌షిప్, మెస్‌బిల్లులు, ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బకాయిలు పేరుక పోవడంతో సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్ర సైదానాయక్, జగన్, వీరన్న, సంపత్, సుమాన్, మనోహర్, అనిల్, కోటేష్, అఖిల్, సాయి, సంతోష్, ఆనంద్, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



108 అంబులెన్స్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, ప్రాజెక్టు మేనేజర్ నజీరొద్దిన్, ఈఎంటీ ఎండీ.రహీంలు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అంబులెన్స్‌లోని పరికరాలను పరిశీలించి మాట్లాడారు. అంబులెన్స్‌లో అధునాతన పరికరాలు ఉన్నాయని దామరచర్ల మండల ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాక శ్రీహరి, ఎస్.అజ్రకుమార్‌లు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల బీమా చెక్కు అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన అంబటి నాగరాజు ఇటీవల పానగల్లు చెరువులో చేపల వేటకు వెళ్లి గాలిదుమారం రావడంతో బోటు తిరగబడి మృతి చెందాడు. అయితే మృతుడు నాగరాజుకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడం ద్వార రూ. 2లక్షల బీమా చెక్కు మంజూరైంది. పెద్ద దేవులపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం ఆ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఆపద సమయాల్లో సైతం అండగా ఉంటుదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంబటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి సౌండ్ సిస్టం బహూకరణ

పెద్దవూర : మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బొడ్డు వెంకట్ మంగళవారం శ్రీ కోదండ రామాలయానికి రూ.35వేల విలువైన ఆంప్లిఫైర్, మైక్, సౌండ్ బాక్స్‌లను తన జన్మదినం సందర్భంగా తాతయ్య–నాయనమ్మలుజ్ఞాపకార్థం బహూకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ పూజారులు దాత వెంకట్‌ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, నాయకులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, నడ్డి ఆంజనేయులు, అంజయ్య, వెంకటయ్య, శంకర్, సతీష్, రమేష్, కిలారి మురళీయాదవ్, రఘు, శేఖర్, రవి పాల్గొన్నారు.

సీఎం సోదరుడికి ఘన స్వాగతం



రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కొండల్ రెడ్డి

డిండి : సీఎం సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ నుంచి నాగర్ కర్నూల్ జిల్లాలోని మద్దిమడుగు ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలోని డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనం స్వాగతం పలికాయి. ఈ ఎందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కొండల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. కట్ట మైసమ్మ అమ్మవారికి 101 కొబ్బరి కొట్టి మొక్కును తీర్చుకున్నారు. స్వాగతం పలికిన వారిలో సీనియర్ నాయకులు రాంకిరణ్, పోల వెంకటేశ్, ఉపసర్పంచ్ నూకం వెంకటేశ్, సాయి, లక్ష్మారెడ్డి, దినేశ్, పోశాలు, నరేశ్, లక్ష్మణ, భీముడు, రహీం, ఖాదర్, ఉమర్, అయ్యూబ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున బుధవారం నల్లగొండ పట్టణంలోని వివిధ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ డి.శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గొల్లగూడ, పెద్దబండ, అవుట్ డోర్ స్టేడియం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన జానారెడ్డి



వెంకట్రావమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

మిర్యాలగూడ : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాతృమూర్తి వెంకట్రావమ్మ ఇటీవల మృతిచెందారు. మంగళవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని వెంకట్రావమ్మ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే బీఎల్ఆర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చి అక్కడ కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల్లో కార్యకర్తలందరూ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించడంపై అభినందించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఇదే స్ఫూర్తితో పనిచేసి గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగడి రామలింగయ్యయాదవ్, రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఇంజమూరి లలిత, గాజుల శ్రీనివాస్, బసవయ్యగౌడ్, సంజీవరెడ్డి, బక్కరెడ్డి, నారాయణ, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలీలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలి



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో త్వరలో చేపట్టనున్న నామినేటెడ్ పోస్టుల్లో పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని పద్మశాలి సంక్షేమ సంఘం అసెంబ్లీ కన్వీనర్ పున్నా రాములు, అధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిలువేరు బిక్షం, కోశాధికారి గుర్రం శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పద్మశాలి సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ స్థాయి నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా పున్న రాములు, అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మాశీని ప్రసాద్, మీడియా, ప్రచార కార్యదర్శిగా రావిరాల శ్రీనివాస్, కో కన్వీనర్‌గా నారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు బ్రహ్మం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

దామరచర్ల మండల కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా ఖాదర్



నియామకపత్రం అందుకుంటున్న సయ్యద్ ఖాదర్

మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజర్‌గా సయ్యద్ ఖాదర్‌ను నియమించారు. ఈ నియామక పత్రాన్ని దామరచర్ల మండలం వాడపల్లిలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని సయ్యద్ ఖాదర్ అందుకున్నారు. అలాగే మండలం వాడపల్లిలోని శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వాడపల్లి గ్రామంలోని మాజీ సర్పంచ్ సుబ్బయ్య నివాసంలో నూతన దంపతులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట దామరచర్ల మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, సీనియర్ పగిడి రామలింగయ్య యాదవ్, కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు నర్సిరెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహారెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీ మహ్మద్ సద్దాం, దుర్గ, అలుగుల దుర్గారావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



మిర్యాలగూడ అర్బన్: సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న బంటు వెంకటేశ్వర్లు



చింతపల్లి : ఎర్రజెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఆ పార్టీ నాయకులు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సాగర్ రోడ్డులో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్, నాయకులు లింగానాయక్, వెంకన్న, గోగుల యాదగిరి, అంజయ్య, రాజేశ్వరి, కళావతి, లక్ష్మమ్మ, శ్రీను, రాములు తదితరులున్నారు.

చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావ దినోత్సవం మంగళవారం మండల కేంద్రంతో పాటు మాల్ గొడుకొండ్ల కూడలిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సీపీఐ పతాకాన్ని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, లక్ష్మయ్య, ఇద్ది రాములు, అంజల్‌రావు, శేఖరాచారి, నర్సింహా, బుచ్చయ్య, శ్రీకాంత్, పరుశురాములు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

డిండి : సీపీఐ 99వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఆ పార్టీ నాయకులు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతోపాటు కందుకూర్, చెర్కుపల్లి, రహమంతాపూర్, తవక్లాపూర్, సింగరాజుపల్లి, ఖానాపూర్ గోనకొల్ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ మైనోద్దీన్, మండల కార్యదర్శి కనకాచారి, సహాయకార్యదర్శులు బొల్లే శైలేష్, విజయేందర్‌రెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, ఎనమల నవీన్, సాగర్ పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : సీపీఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీపీఐ పతాకాన్నిపా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మికొండ వెంకటేశ్వరరెడ్డి, మల్లాచారి, కల్లు చరణ్‌రెడ్డి, సుంకయ్య, కురాకుల వెంకటయ్య, హరి, పర్షనాయక్, సోమ్లా, వెంకటయ్య, శంకర్, హతిరా, లక్ష్మయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : సీపీఐ పార్టీ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో జెండాను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. బడుగు బహీన వర్గాల కోసం పోరాడిన ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, అంజనేయులు, రాంరెడ్డి, రంగారెడ్డి, యాదయ్య, మాధవరెడ్డి, యాదయ్య, వెంకటయ్య తదితరులున్నారు.

శేఖర్‌రెడ్డికి మండలి చైర్మన్ పరామర్శ



శేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మాడుగులపల్లి : ఆర్టీఐ మాజీ కమిషనర్ కట్టా శేఖర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా మంగళవారం మండలంలోని మర్రిగూడెంలోని ఆయన నివాసంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు. జానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలి చైర్మన్ వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు, కట్టా సిద్ధార్థరెడ్డి తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి వేడుకలు



సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీలో గల శ్రీసాయిదత్తాశ్రమంలో మంగళవారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు ఝామున 5గంటలకు సుప్రబాత సేవతో ప్రారంభమైంది. పంచామృతాభిషేకాలతో దత్తాత్రేయుడికి అభిషేకాలను నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా వ్రతాలను నిర్వహించి పూజలను నిర్వహించారు. దత్తాత్రేయ జయంతి సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పులిమేడు ఆశ్రమంలో అయ్యప్పమాలధారులు ఆశ్రమ ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్‌పేటలో గల శ్రీసాయి బాబా మందిరంలో మంగళవారం దత్తాత్రేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాఫ్, కోశాధికారి మట్టయ్య, గురుస్వాములు జానకిరాముడు, సోమన్న, జగన్నాధరావు, శ్రీనివాస్‌బాబు, అంజిబాబు, విక్రమ్, అయ్యప్ప గురుస్వాములు గోదాల జానకిరాంరెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, యాదిరెడ్డి, అనంత్‌సాయి, తాళ్ల వెంకట్‌రెడ్డి, చిట్ల శ్రీనివాస్, రంగారావు, నరేష్, కొండల్, నరేందర్, గిరి, శివకోటి శివ, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యాం తదితరులున్నారు.

యూనియన్ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



యూనియన్ బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఓ వెంకటేశ్వర్లు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఖాతారులకు యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ మహబూబ్‌నగర్ ఆర్ఓ డి. వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో ఉన్న తిరుమలగిరి యూనియన్ బ్యాంక్‌ను తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న నూతన భవనంలోకి మార్చారు. మంగళవారం యూనియన్ బ్యాంక్ కార్యాలయాన్ని ఆర్ఓ వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారులు షరీఫ్, అహ్మద్ పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

చందంపేట : డిసెంబర్ 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ సభల ద్వారా ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ రాములునాయక్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న బుడ్డోనితండా, బిల్డింగ్‌తండా, చందంపేట, మోత్యతండా, 29న మానావత్‌తండా, ముడుదండ్ల, ముర్పునూతల, రేకులగడ్డ, 30న హంక్యతండా, పోలేపల్లి, పోల్యనాయక్‌తండా, యాపలపాయతండా, జనవరి 2న బొల్లారంపట్టి, గాగిళ్లాపురం, గుంటిపల్లి, పాత తెల్దేవర్‌పల్లి, 3న గన్నెర్లపల్లి, కాట్రావత్‌తండా, పాత కంబాలపల్లి, 4న కంబాలపల్లి, పెద్దమూల, యల్మలమంద, 5న చిత్రియాల, గువ్వలగుట్ట, కోరుట్ల, 6న అచ్చంపేటపట్టి, పొగిళ్ల, తెల్దేవర్‌పల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొండమల్లేపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని టీపీసీసీ కో ఆర్డినేటర్ ఎంఏ సిరాజ్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హులను గుర్తించి పథకాలను వర్తింపజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చందంపేట : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని చిత్రియాల పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి కోరారు. ఆయా తేదీల వారీగా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలలో పాల్గొని సంబంధిత పత్రాలను జత చేస్తూ దరఖాస్తులను అందజేయాలని కోరారు.

రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

నిడమనూరు : ఈనెల 28వ తేదీ నుంచి మండలంలోని ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ మంగళవారం తెలిపారు. 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8–12 గంటల మధ్య, రెండో షిఫ్టు మధ్యాహ్నం 2గంటల నుంచి 6గంటల వరకు ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు సంబందిత అధికారులు స్వీకరిస్తారని వివరించారు. ప్రతి 100 కుటంబాలకు ఒక కౌంటర్‌ను గ్రామంలో ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతందన్నారు. లబ్ధిదారులు ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



తరుణ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : హాలియా పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు చిన్న కుమారుడు దోరేపల్లి తరుణ్(25) సోమవారం రాత్రి కనగల్ మండలంలోని లింగోటం స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మంగళవారం హాలియా పట్టణంలోని దోరేపల్లి వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు దోరేపల్లి తరుణ్ మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో అనుముల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీష్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, ఆంజాద్‌ఖాన్, నాయకులు గుంటుక మధుసూధన్‌రెడ్డి, షేక్ మక్బుల్, జలీల్‌పాషా, చెన్నయ్య, గోపిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

పాల్వాయికి చేరిన అయోధ్య అక్షింతలు



అక్షింతలను రామాలయానికి తీసుకువస్తున్న సర్పంచ్, ప్రజలు

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామ రామాలయానికి మంగళవారం అయోధ్య అక్షింతలు చేరాయి. గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మలా మణిపాల్‌రెడ్డి గ్రామ పొలిమేర నుంచి ఊరేగింపుగా అక్షింతలను తీసుకుని వచ్చి పూజ చేశారు. మూడు రోజుల పాటు స్వామి సన్నిధిలో పూజలు జరిపి ప్రతి గడపకూ అక్షింతలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లోజు సాల్వాచారి, ఆలయ చైర్మెన్ మాసిన కొండల్ రెడ్డి, వెంకటాపురం అచ్చాలు, బైరెడ్డి సత్యనారాయణ, గిరి వెంకట్ గౌడ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.